## ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రి ఉత్తమ్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న తెలంగాణ జేఏసీ నాయకులు

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, జనవరి 2 : తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు చిలకరాజు అజయ్‌కుమార్, దొడ్డ నరసింహారావు, చంద్రారెడ్డి, కోల నాగేశ్వర్‌రావు, ఎడ్ల విజయ్ పాల్గొన్నారు.

## మహిళలపై దాడులు దురదుష్టకరం

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు
- కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన వారికి పరామర్శ

కాంగ్రెస్ దాడిలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట టౌన్, జనవరి 2 : మహిళలపై కాంగ్రెస్ నాయకుల దాడుల దురదుష్టకరమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తుంగతుర్తి నియోజక వర్గం జాజిరెడ్డిగూడెం మండలం కోమటిపల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్, అతడి అనుచరుల దాడిలో గాయపడి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు నున్న వీరమ్మ, అమె కుమారులు నున్న మహేశ్, నున్న శ్రవణ్‌ను మంగళవారం వారు పరామర్శించి మాట్లాడారు. దాడికి పాల్పడింది ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల అదే మండలంలోని కాసర్లపాడు గ్రామానికి చెందిన రైతు, కేసీఆర్ అభిమాని సురేశ్‌పై జరిగిన దాడిలో పోలీసులు ఇంతవరకు ఎలాంటి చట్టపరమైన చర్యలు చేపట్టని విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇటీవల తనతో పాటు తన భర్త సురేశ్‌పై జరిగిన దాడి విషయంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ నిందితులను అరెస్ట్ చేయకపోగా తమపైనే కేసు నమోదు చేసి విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మెండె సరిత ఆవేదన వ్యక్తం చేసింది. కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్ గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య, పంది యుగేంధర్, నున్న మల్లేశ్, యాదగిరి, సురేశ్, యల్లం రాజు, వెంకన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి : సలీం షరీఫ్

కోదాడ రూరల్ : కూచిపూడితండా పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న విద్యాధికారి సలీం షరీఫ్

కోదాడ రూరల్, జనవరి 2 : సాంప్రదాయ రీతిలో విద్యా బోధన కాకుండా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఐక్యూ పెంచేలా గుణాత్మక విద్యను అందించాలని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం మండలంలోని కూచిపూడితండా ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించి మెనూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులకు గడువు పెంచాలి

- సీపీఐ కార్యదర్శి వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్, జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకునే గడువు పెంచాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సీపీఐ కార్యాలయం ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దరకాస్తు ఫారం ఎన్నో అనుమానాలకు తావిస్తుందన్నారు. రేషన్ కార్డు లేని వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలో నేటికి చెప్పలేదని అలాగే కౌలు రైతులు ఏ విధంగా దరకాస్తు చేసుకోవాలో స్పష్టంగా లేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దరఖాస్తు గడువు జనవరి 6 ఆఖరు అని తర్వాత దరఖాస్తులు స్వీకరించమని చెప్పడం తగదన్నారు. నిరుపేదలకు లబ్ధి చేకూరేలా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలని కోరారు. సమావేశంలో నాయకులు నిమ్మల ప్రభాకర్, పెంద్ర కృష్ణ, అయితగోని కామేశ్, గాలి రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ



బొడ్రాయిబజార్ : 7వ వార్డులో ప్రజా పాలన దరఖాస్తులను ఆవిష్కరిస్తున్న నాయకులు

కోదాడ రూరల్ : కూచిపూడితండాలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అధికారి దయానందరాణి, ఏడీఏ వాసు

బొడ్రాయిబజార్, జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు జల్లా వ్యాప్తంగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతున్నది. జిల్లా కేంద్రంలోని 7, 8, 23, 24, 39, 40వ వార్డుల్లో ప్రజా పాలన గ్రామ సభలను ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మెప్మా పీడీ రమేశ్‌నాయక్, కౌన్సిలర్లు కుంభం రేణుకారాజేందర్, నెల్లుట్ల సోమలక్ష్మి, వల్దాస్ సౌమ్యజాని పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని ఆర్లెగూడెం, జెర్రిపోతులగూడెం, రామాపురం, కొమ్ముబండతండాల్లో ప్రజా పాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా మత్యశాఖ అధికారి రూపేందర్‌సింగ్, తాసీల్దార్ సరిత, ఎంపీడీఓ ఈదయ్య పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ వాసు అన్నారు. మండలంలోని కూచిపూడి, కూచిపూడితండా, గుడిబండ, కాపుగల్లు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక, సంక్షేమాధికారి దయానందరాణి, ఎంపీడీఓ విజయశ్రీ, ఆర్.ఐ వెంకటనాగేశ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలంలోని వెలిశాల గ్రామంలో తాసీల్దార్ రమణారెడ్డి దరకాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం, గరిడేపల్లి ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణను హుజూర్‌నగర్ ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అలాగే రంగాపురం, కోదండ రామాపురం గ్రామాలలో సైతం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ బి.కవిత, ఇన్‌చార్జి ఎంపీడీఓ వనజ, ఎంపీఓ మౌలానా పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని గొట్టిపర్తి, సంఘెం, అన్నారం గ్రామాల్లో అధికారులతో కలిసి స్థానిక ప్రజా ప్రతినిధులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, సర్పంచ్ చందా వెంకన్న ఉప సర్పంచ్ జటంగి అనితాలింగయ్య పాల్గొన్నారు.

నాగారం : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కూరం మణీవెంకన్న అన్నారు. మండలంలోని మామిడిపల్లిలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ కొండయ్య, తాసీల్దార్ బ్రహ్మయ్య, సర్పంచ్ బిల్లా పుష్పమాలాసత్తిరెడ్డి, ఎంపీఓ దారా శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి ప్రజా పాలన గ్రామ సభలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మంగళవారం అర్వపల్లిలో 604, కోమటిపల్లిలో 146 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్, తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఏఓ శశిధర్‌రెడ్డి, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, కార్యదర్శి నాగయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్

మోతె : మండలంలోని గొపతండా, కూడలి, అన్నారిగూడెం, సర్వారం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో తాసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ హరిసింగ్, ఏపీఎం నరసింహ పాల్గొన్నారు.

అనంతగిరి : మండలంలోని అమీనాబాద్, శాంతినగర్‌లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ విజయ, సర్పంచులు ముత్తినేని కోటేశ్వర్‌రావు, బద్దం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ అనూష పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలంలోని కందిబండ, రేవూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, ప్రత్యేక అధికారులు శ్రీధర్, వెంకయ్య, వైస్ ఎంపీపీ గాయం గోపిరెడ్డి, సర్పంచులు అబ్రహం, అన్నపూర్ణ, ఎంపీటీసీ పుష్ప, కొండల్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని అవరేణికుంట తండా, చౌటపల్లి, బక్కమంతులగూడెం, గుండ్లపల్లి గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ మంగా రాథోడ్, ఎంపీడీఓ జానకిరాములు, సర్పంచులు నాగేశ్వర్‌రావు, గుండెపంగు కృష్ణవేణి, విజయలక్ష్మి, సుదర్శన్ పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీపీ గోపాల్, జడ్పీటీసీ మాలోతు బుజ్జి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచారి, తాసీల్దార్ శ్రీదేవి, సర్పంచ్ కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలో 9వ వార్డులో ప్రజా పాలన దరకాస్తుల స్వీకరణను ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ లలితా, మేనేజర్ అశోక్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

### జిల్లా వ్యాప్తంగా నాలుగో రోజు 70,953 దరఖాస్తులు

సూర్యాపేట, జనవరి 2 : ఆరు గ్యారెంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలో ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారు. నాల్గొవ రోజు మంగళవారం 70,953 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 73 గ్రామ పంచాయతీల్లో 58,679 దరఖాస్తులు రాగా 19 మున్సిపాలిటీల్లో 12,274 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 1,71,745 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

అర్వపల్లి ప్రజా పాలన గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

## క్రీడాభివృద్ధికి కేబీ సేవలు అభినందనీయం

- జాతీయ కబడ్డీ మాజీ క్రీడాకారుడు మహిబూబ్‌జానీ

కేబీకి నివాళి అర్పిస్తున్న క్రీడాకారులు

కోదాడ రూరల్, జనవరి 2 : గ్రామీణ క్రీడలైన కబడ్డీ, కర్రసాములాంటి క్రీడల అభివృద్ధికి ఖాజాభాయ్ (కేబీ) చేసిన సేవలు అభినందనీయమని జాతీయ కబడ్డీ మాజీ క్రీడాకారుడు ఎండీ మహిబూబ్‌జానీ అన్నారు. కేబీ 34వ వర్ధంతి సందర్భంగా మంగళవారం క్రీడాకారులు, బంధువులు, స్నేహితులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

కార్యక్రమంలో మినీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌కే ఖాజా, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కేబీ కబడ్డీ మోమోరియల్ కన్వీనర్ ఎస్‌కె బాగ్దాద్, కంపాటి శ్రీను, పంది తిరుపయ్య, కౌన్సిలర్ ఎస్‌కే షఫీ, కంచు కొండల్, మాతంగి బసవయ్య, ఎస్‌కే బషీర్, బాజాన్, ఫిరోజ్, క్రాంతి, ముస్తాఫా, సాదిక్, నబీ పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమానికి బియ్యం అందజేత

అనాథ ఆశ్రమం పిల్లలకు బియ్యం అందజేస్తున్న ఓపెన్ ఐస్ సోసైటీ సభ్యులు

హుజూర్‌నగర్, జనవరి 2 : పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల జిప్సీ ఆనాథ ఆశ్రమంలో ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులచే కేక్ కట్ చేయించారు. ఆశ్రమ నిర్వాహకులు ధన్‌పాల్ చిన్ని దంపతులకు 100 కేజీల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను, సభ్యులు చందు, బొల్లం వెంకటేశ్వర్లు, పిల్లి శివశంకర్, లక్ష్మణ్, దాసు, కృష్ణ, రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అన్నదానం

కోదాడటౌన్, జనవరి 2 : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం దాతల సహాయంతో భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో దాతలు సీతారాములు, కందిబండ నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, చారి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

## నిత్యావసరాలు అందజేత

నేరేడుచర్ల, జనవరి 2 : క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పెంచికల్ దిన్న గ్రామానికి చెందిన నిరుపేద బొల్లేపల్లి వెంకమ్మ కుటుంబానికి బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు అందజేసినట్లు సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్ మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో అరిబండి కిరణ్‌కుమార్, రావులపల్లి రోశయ్య, హరిప్రసాద్, రామకృష్ణ, సురేశ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు రీడింగ్ చైర్ల పంపిణీ

నేరేడుచర్ల, జనవరి 2 : నేరేడుచర్ల వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు చేతులమీదుగా రీడింగ్ చైర్లు పంపిణీ చేసినట్లు హెచ్ఎం బట్టు మధు మంగళవారం తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు రూ. 40 వేల విలువ గల 54 రీడింగ్ చైర్లు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లలితాభరత్, రణపంగ నాగయ్య, వాసవీ వనితా క్లబ్ సభ్యులు అరుణకుమారి, భాగ్యలక్ష్మి, మహాలక్ష్మి, శోభ, వాసవి, శ్రీనివాస్‌రావు, శేఖర్, సైదయ్య, నటరాజ్ కోటేశ్వర్‌రావు, కిషన్, బాలకృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలి

ప్రభుత్వ పాఠశాలలకు ఫ్యాన్ బహూకరిస్తున్న లక్ష్మయ్య

- హెచ్ఎం సత్యనారాయణరెడ్డి

మోతె, జనవరి 2 : ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నరసింహాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్ వాడీ పాఠశాలకు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొండ లక్ష్మయ్య కుమారుడు అజయ్, నిలీమా రూ.50 వేల విలువైన వస్తువులను బహూకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొండా లక్ష్మయ్య, రవీందర్, వీరయ్య, అంగన్‌వాడీ టీచర్ లలితా, సోమేశ్వర్‌రావు, మీనారావు, నాగేశ్వర్‌రావు, కరుణాకర్ పాల్గొన్నారు.

## మట్టపల్లి క్షేత్రంలోని దుకాణాలకు బహిరంగ వేలం

వేలం పాట నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ధర్మకర్తలు

మఠంపల్లి, జనవరి 2 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో తలనీలాల సేకరణ, కొబ్బరికాయలు, పూలు అమ్మకం హక్కుకు మంగళవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.మహేందర్‌కుమార్, మిర్యాలగూడ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఈ.రమేశ్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేలంపాటలో కొబ్బరికాయలు అమ్ముకొను హక్కును రూ.11,40,000కు మఠంపల్లి మండలానికి చెందిన దాసరి నాగలక్ష్మి దక్కించుకున్నట్లు తెలిపారు.

కాగా తలనీలాల సేకరణకు సరైన పాట రానందున అలాగే పూల అమ్మకానికి డిపాజిట్ ఎవరూ చెల్లించనందున మరోసారి పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు కంబాల రామయ్య, ఏసురెడ్డి కామేశ్వరమ్మ, గోలి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

## అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

నేరేడుచర్ల, జనవరి 2 : అయోధ్య రాముడి అక్షింతలను మంగళవారం నేరేడుచర్ల పట్టణంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, వాసవీ వనితా క్లబ్ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రతీ ఇంటికి అక్షింతలు, అయోధ్య రామాలయ చిత్రపటాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రాము, శివాలయం చైర్మన్ కోటేశ్వర్‌రావు, వాసవీ వనితా క్లబ్ సభ్యులు శ్రీలత, చంద్రశేఖర్, సతీశ్, లచ్చయ్య పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని నరసింహాపురంలో అయోధ్య రాముల వారి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నందుల శాస్త్రి, సురేశ్, శేషాచార్యులు, వెంకయ్య పాల్గొన్నారు.

## బూరుగడ్డలో పూజలు

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 2 : మండలంలోని బూరుగడ్డలో గల ఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాసం పురస్కరించుకుని గోదా అమ్మవారికి సుప్రభాత సేవ, ఆరాధన, అభిషేకం, అష్టోత్తర, శతనామావళి, గోత్రనామాలు, సేవాకాలం, మంగళా శాసనంను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీశ్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ఆలయ చైర్మన్ సైదులు, ధర్మకర్తలు కుసేల్, కిట్టయ్య, ఆలయ సిబ్బంది గోవిందారెడ్డి, కిరణ్‌గౌడ్, రమేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుంచి పడ్డ గీత కార్మికుడి మృతి

బుచ్చయ్య

నేరేడుచర్ల, జనవరి 2 : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి కిందపడి తీవ్రంగా గాయపడిన గీత కార్మికుడు పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతిచెందాడు. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ముకుందాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బొమ్మకంటి బుచ్చయ్య (67) సోమవారం సాయంత్రం గ్రామ శివారులో కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ బుచ్చయ్యను చికిత్స కోసం మిర్యాలగూడకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు తెలిపారు. బుచ్చయ్యకు భార్య వీరమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## పేకాడుతున్న ఏడుగురు అరెస్ట్

- 19,100 నగదు, 7 సెల్‌ఫోన్లు, 3 బైక్‌లు స్వాధీనం

నేరేడుచర్ల, జనవరి 2 : నేరేడుచర్ల పట్టణం రాంపురం రోడ్‌లో పేకాట స్థావరంపై పోలీసులు రైడ్ చేసి ఏడుగురిని అరెస్ట్ చేశారు. మంగళవారం ఎస్ఐ పరమేశ్ మీడియాతో కేసు వివరాలు వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధి రాంపురం రోడ్‌లో ఐలాపురం లక్ష్మి (భర్త ప్రసాదరావు) కి చెందిన ఇంట్లో పేకాట ఆడుతున్నారని సూర్యాపేట సీసీఎస్ పోలీసులకు సమాచారం అందింది. దాంతో స్థానిక పోలీసులతో కలిసి రైడ్ చేసి పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేశారు. నిందితులను రామినేని శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీను, పోకల వెంకటేశ్వర్లు, నంద్యాల సైదులు, గుత్తికొండ హరినారాయణరెడ్డి, వడిత్య లాలు, కొండా నాగయ్యగా గుర్తించారు. వారి వద్ద నుంచి రూ.19,100 నగదు, 7 సెల్‌ఫోన్లు, 3 బైక్‌లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

## మట్టపల్లి నృసింహుడి నిత్య కల్యాణం



కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, జనవరి 2 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వామివారికి నిత్య కల్యాణాన్ని అర్చకులు మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుప్పావడి సేవ

హుజూర్‌నగర్, జనవరి 2 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో మంగళవారం తిరుప్పావడి సేవను నిర్వహించారు. స్వామివారికి వెండి వస్త్రాన్ని ఆభరణంగా ధరింపజేసి పూజలు చేశారు. పులిహోరతో స్వామి వారి ఆకృతిని తయారు చేశారు. కార్యక్రమంలో ఈఓ గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు నరసింహాచార్యులు, రాఘవాచార్యులు పాల్గొన్నారు.